





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 28 జూలై 2025


# రోడ్డుకు అడ్డుగా గోడలు....
## అధికారుల నిర్లక్ష్యం వెల్లడి



– ఇరువైపులా గోడలు – మధ్యలో 100 ఫీట్ల రోడ్డుకే అడ్డుకట్టు

– న్యాయపోరాటానికి దిగిన గ్రామస్తులు – త్వరలో కోర్టు నుండి నోటీసులు

మిగతా 8లో

# మండలంలో 506 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం

**– మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ**

**10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు : మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట్ మేజర్ న్యూస్:రాజకీయాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని గత 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తమ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆదివారం కోహెడ మండల కేంద్రంలోని వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 26 వేల,మండలం లో 1,117 కొత్త రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు,కాటమయ్య రక్షణ కవచాలు, మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశామని చెప్పారు.మండలంలో 39 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని,స్టీల్ బ్యాంక్ అందరూ వాడాలని,ప్లాస్టిక్ లో వేడి అన్నం తినడం వల్ల విషం తిన్నట్టేనన్నారు. క్యాన్సర్,గర్భసంచి,డయాలసిస్ , ఇతర వ్యాధులు వస్తున్నాయని, గతంలో దొడ్డు బియ్యం వచ్చేవి..ఇప్పుడు ప్రజా పాలన ప్రభుత్వంలో సన్న బియ్యం ఇస్తున్నాం. మండలంలో 506 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. గత 10 సంవత్సరాల్లో ఈ మండలంలో ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని గత పాలనను ఎద్దేవా చేశారు. 506 ఇళ్లలో 432 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఇంకా 72 మంది ముగ్గులు పోసి ఇళ్లు స్టార్ట్ చేయలేదన్నారు.మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయలు రుణం ఇస్తారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా ఇస్తున్నాం. దానిని ఎవరు అడ్డుకోరు. మొరం కావాలన్న అధికారులకు చెప్పి పోసుకో వలని మంత్రి సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళల 200 కోట్ల ఉచిత టికెట్లతో 6800 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలకు బస్సులు, సోలార్, పెట్రోల్ బంకులు ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు



వడ్డీలేని రుణాలు కోటి 15 లక్షలు వచ్చాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నాం.మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం.గత ప్రభుత్వం గల్లా ఖాళీ చేసింది. అయిన అన్ని కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి,ఆర్డీవో రామ్మూర్తి,తహసిల్దార్ సమీర్ అహ్మద్,ఎంపీడీవో కృష్ణయ్య,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజ్, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి,మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,బసవరాజు శంకర్,శెట్టి సుధాకర్, పాము శ్రీకాంత్, గొరిటాల లక్ష్మణ్, వేల్పుల వెంకటస్వామి, కర్ర రవీందర్, భీమ్ రెడ్డి మల్లారెడ్డి,చింతకింది శంకర్, బండారి బాలరాజు,సనత్ రెడ్డి, మంద శ్రీనాథ్, కాంతాల శివారెడ్డి, బందెల బాలకిషన్,అబ్దుల్ రఫీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుడు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ అభివృద్ధిపై

## : మంత్రి దామోదర ప్రత్యేక దృష్టి

- చురుకుగా అందోలు ఫోర్‌లైన్ రోడ్డు పనులు
- రోడ్డు నిర్మాణం పనులకు రూ.20
- కోట్లు మంజూరు కాంట్రాక్టు రద్దుచేసి మరొకరి పనుల అప్పగింత



మిగతా 8లో




# పేరుకే మున్సిపాలిటీ ...
## పారిశుద్ధ నిర్వహణపై నిర్లక్ష్యం

✦ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

మిగతా 5లో

# 1000 ఈత మొక్కలను నాటించినా ఎక్సైజ్ శాఖ సిఐ నాగేశ్వరరావు



కొల్చారంమేజర్ న్యూస్ సూర్య: కొల్చారం మండలంలోని పైతర గ్రామంలోని దామరచెరువు కట్టపై శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో 1000 ఈత మొక్కలను ఎక్సైజ్ శాఖ సిఐ నాగేశ్వరరావు నాటించారు. ఈ సందర్భంగా సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛమైన కల్లు కోసం ఈత వనాన్ని పెంచాలని ప్రతి సంవత్సరం ఈత మొక్కలను నాటి సంరక్షించేందుకు ఆయా గ్రామాల గౌడ సంఘం సభ్యులకు బాధ్యతలు అప్పగించినట్లు సిఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హెడ్ కానిస్టేబుల్ సరళ ఫీల్డ్ అసిస్టెంట్ కవిత గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో మరో ముందడుగు ఆవుల రాజిరెడ్డి

### - ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన సొంత నిధులతో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్లను ను ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి




కొల్చారంమేజర్ న్యూస్ సూర్య : కొల్చరం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ, హత్నూర, శివ్వంపేట, వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్లను తన సొంత నిధులతో ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కళాశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ చేపట్టిన కార్యక్రమాన్ని అందరూ ప్రశంసించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇది ఎంతో ఉపయుక్తమవుతుందని అధ్యాపక బృందం పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు తమ దాహార్తి తీర్చినందుకు, శుద్ధజల వనరులు అందించినందుకు ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, నిరంతరంగా విద్యా స్థాయిని మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సామాజిక సేవల పట్ల ఆయన చూపిస్తున్న శ్రద్ధకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన యువతి హల్ చల్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మతిస్థిమితం కోల్పోయిన ఓ యువతి హల్చల్ చేసిన సంఘటన జిల్లా కేంద్రంలోని రేణుకానగర్ చౌరస్తాలో నెలకొంది. వివరాలలోకి వెళితే రేణుకా నగర్ లో నివాసం ఉంటున్న మతిస్థిమితం కోల్పోయిన ఓ యు-వతి(25) ఆదివారం మధ్యాహ్నం ఎదురుపడిన వాహనాలను, స్థానికంగా నిలిచి ఉన్న వాహనాలను పెద్దపెద్ద రాళ్లతో ధ్వంసం చేసింది. ఆ దారి గుండా వెళ్తున్న వాహనదారులపై దాడి చేయడంతో గాయపడ్డారు. దీంతో కాసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికంగా ఉన్న ఓ యువకుడు అడ్డుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. వాహనాలు భారీగా ధ్వంసం అయ్యాయి. యువతి కుటుంబ సభ్యులు చొరవ తీసుకొనడంతో వివాదం సద్దుమణిగింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతూ ఉండటం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు చొరవ తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# హవేలీ ఘన్పూర్ మండలం దూప్ సింగ్ తండా వాగును సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి



హవేలీ ఘనాపూర్ మేజర్ న్యూస్: హవేలీ ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగిపొర్లింది. ఆర్డీవో రమాదేవి రెవిన్యూ సిబ్బందితో కలిసి శనివారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగిపొర్లుతుందని ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. అని తెలిపారు .వంతెన దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని పంచాయతీ కార్యదర్శిని ఆర్డీఓ ఆదేశించారు.

# చిన్నచెల్మెడ అంగన్వాడికి ప్రహరి గోడేది..

### - అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడతో పిల్లలు ఇబ్బందులు - పట్టించుకోని అధికార యంత్రాంగం

మునిపల్లి సూర్య మేజర్ న్యూస్: మండలంలోని చిన్నచెల్మెడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల రూ.2లక్షలు మంజూరు చేసిన విషయం తెలిసిందే . అయితే సదరు కాంట్రాక్టర్ రూ. 2 లక్షల రూపాయలకు సంబంధించి ప్రహరీ గోడ నిర్మాణ పనులను చేపట్టారు. దీంతో నిధులు సరిపోకపోవడంతో అసంపూర్తిగా పనులు నిలిపి వేశారు. అయితే ప్రహారి గోడకు మొత్తం 50 మీటర్లకుగాను 27 మీటర్ల మీటర్లు మాత్రమే పూర్తి అయింది. మిగిలిన 23 మీటర్లకు నిధులు సరిపోకపోవడంతో అర్ధంతరంగా పనులు ఆగిపోయాయి. దీంతో అంగన్వాడికి వెళ్లే పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో మెయిన్ రోడ్డు కు అంగన్వాడీ ఉండడంతో ఎప్పుడు ఎక్కడ నుంచి ఏం జరుగుతోందనని పిల్లలు భయాందోళనకు గురవుతున్నారు. కాక ప్రహారి గోడ లేక ముందు కొంత మంది గ్రామస్తులు కంచె మాదిరిగా జాలితో ఏర్పాటు చేసి అందులో వివిధ రకాల మొక్కలు పెంచారు. ప్రహారి గోడకు నిధులు మంజూరు కావడంతో జాలిని తీసివేశారు. దీంతో అందులో ఉన్న మొక్కలను పశువులు మోసిపోతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రహరి గోడ నిర్మాణ పనులను పూర్తిచేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





# సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా

### గృహ భజన కార్యక్రమం పాల్గొన్న కార్పొరేటర్ సింధు అధర్శెట్టి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా, శ్రీ ప్రయస్సాయి సేవా సమితి విజ్ఞప్తి మేరకు, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నేడు కార్పొరేటర్ శ్రీమతి సిందూ ఆదర్శ్ రెడ్డి వద్ద గృహ భజన కార్యక్రమం భక్తిపూర్వకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సత్యసాయి సేవాదళ్ అధ్యక్షుడు శ్రీ శంకరప్ప సత్యసాయి సేవాదళ్ ట్రస్ట్ కన్వీనర్ శ్రీ రామ్ గోపాల్ , రాజేశ్వర్ రెడ్డి , సేవాదళ్ కోఆర్డినేటర్ శ్రీ ప్రవీణ్ చంద్ర , శ్రీ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రీ తోంట అంజయ్య , శ్రీ పరమేశ్, శ్రీ కృష్ణకాంత్, శ్రీ జగన్, శ్రీమతి రాణి, శ్రీమతి జ్యోతి, శ్రీమతి నాగమణి, శ్రీమతి సత్యవతి, శ్రీమతి శ్రీలత, శ్రీమతి సరిత తదితరులు పాల్గొన్నారు.

అలాగే బీహెచ్ఈఎల్ సేవాదళ్ సభ్యులు మరియు భక్తులచే నిర్వహించబడిన భజన కార్యక్రమంలో ప్రముఖ గాయనీగాయకులు పాల్గొని భక్తిరసమయమైన కీర్తనలతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమం భక్తి, శాంతి మరియు ఐక్యత పట్ల భగవాన్ వారి సందేశాలను స్మరించుకుంటూ, గృహ వాతావరణంలో ఘనంగా సాగింది.

# నందిగామలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రెడ్డి నూతన అధ్యక్షుడిగా వై.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గా వై.నాగిరెడ్డి కార్యదర్శిగా వై.నారాయణ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘ సభ్యులందరం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అందరూ రెడ్డి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపె రాజు (35)ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారా గౌడ్, వొజ్జ కనకరాజు,కొమురయ్య దుండిగల లింగం,ఐలయ్య, నవీన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 411 యాక్టులో మార్పు వచ్చేవరకు స్వర్ణకారులకు తోడుంటా

**- విచ్చలవిడిగా కార్పొరేట్ జువెలరీ షాప్ లు ఏర్పడడంతో స్వర్ణకారుల జీవితాలు రోడ్డున పడ్డాయి**

**- కులవృత్తినే నమ్ముకున్న స్వర్ణకారులను ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకోవాలి**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

కౌడిపల్లి మేజర్ న్యూస్: విశ్వకర్మల హక్కుల సాధన కోసం ఈనెల 31వ తేదీన గురువారం హైదరాబాదులోని ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహచారి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు, ఈనెల 31న జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బంగారం వృత్తి వ్యాపారం చేసుకుని జీవనాధారం పొందే విశ్వకర్మ స్వర్ణాకారులను బంగారు వ్యాపారంలో ఉన్న ఇతరులను, అక్రమ దొంగ బంగారం కేసుల పేరుతో పోలీసుల వేధింపులు మానుకోవాలని, 411 యాక్టులో సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొంగ దొంగతనానికి పాల్పడినట్లయితే దొంగ ఆస్తులు జప్తు చేసి రికవరీ చేయాలన్నారు. ఆ దొంగను జీవితాంతం జైల్లో పెట్టాలని అప్పుడే దొంగకు సరైన శిక్ష పడడం జరుగుతుందని మళ్లీ దొంగతనాలు పునరావృతం కాకుండా ఉంటుందని అన్నారు. ఈ మధ్యకాలంలో కొందరు పోలీసులు స్వర్ణకారులను బంగారు వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దొంగ బంగారం కొనని స్వర్ణకారుల వద్ద, బంగారు వ్యాపారస్తుల వద్దకు, ముక్కు మోఖం తెలియని దొంగను పోలీసులు పట్టుకువచ్చి ఈ దొంగ వద్ద నువ్వు బంగారం కొన్నావ్ అంటూ బంగారు



వ్యాపారస్తున్ని వేధించి బంగారాన్ని రికవరీ చేయడం నా దృష్టికి వచ్చింది అన్నారు. అనేక కార్పొరేట్ షాపులు వచ్చి స్వర్ణాకారుల కులవృత్తులు నశించి దుకాణం కిరాయిలు, ఇంటి కిరాయిలు, కట్టలేక పిల్లల ఫీజులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న 411 యాక్టును ప్రభుత్వం వెంటనే సవరణ చేయకపోతే విశ్వకర్మ స్వర్ణకారులు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. కార్పొరేట్ మార్వాడి షాపులకు దీటుగా స్వర్ణకారులు బంగారం దుకాణాలను నడిపించుకోవాలి దీనికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలి, ఏ ఒక్క విశ్వకర్మ స్వర్ణకారులు అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడొద్దని మీకు మంచి రోజులు వచ్చే వరకు మీకు నేను తోడుంటానని ఎమ్మెల్సీ కవిత హామీ ఇచ్చారు.

# వివాహ పరిచయ వేదికల నిర్వాహకుడికి సన్మానం

**- పలువురి జీవితాలకు దారి చూపిన ప్రసారం శ్రీనివాస్ కు ఘన సత్కారం**

జహీరాబాద్ మేజర్ న్యూస్ : పెద్ద మనసుతో ఎన్నో సంవత్సరాలుగా వివాహ పరిచయ వేదికలను నిర్వహిస్తూ, అనేక జంటల్ని ఒక్కటిగా చేసేందుకు మానవతా దృక్పథంతో ముందుండి సేవలందించిన ప్రసారం శ్రీనివాస్ ను ఆదివారం జహీరాబాద్‌లో జరిగిన వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ..."వివాహ బంధాల ఏర్పాటుకు శ్రీనివాస్ చూపిన త్యాగం, నిబద్ధత అభినందనీయం. ఆయన వేదికల ద్వారా వందలాది మంది యువత, యువతుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురించాయి" అన్నారు.

**సేవే మహాధర్మం**

ప్రసారం శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఇది నా విధిగా భావించి చేస్తున్న సేవ మాత్రమే. ఎన్నో కుటుంబాలను ఆనందంగా చూడగలగడం వల్లే నన్ను ఈ ప్రయాణం కొనసాగించేలా చేస్తోంది. ఈ గుర్తింపు నాకు మరింత బాధ్యతను కల్పించింది" అని పేర్కొన్నారు.



కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వరుడు-వధువు అభ్యర్థులు, పెద్దలు పాల్గొన్నారు. నిర్వాహకులు సత్కారం చేసి శాలువా కప్పి, స్మృతి చిహ్నాం అందించారు. ఈ కార్యక్రమం లో వీరశైవ సమాజం సభ్యులు మధు శేఖర్ అనిశెట్టి జయప్రకాష్ రామప్ప పోలీస్ సంతోష్ కుమార్ రామకృష్ణ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి , లైసెన్సడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతం

**- పటిష్ట బందోబస్తు నడుమ పరీక్ష నిర్వహణ.**

**- మెటీరియల్ జేఎన్టీయూ హైదరాబాద్ కు తరలింపు : డిఆర్ఓ భుజంగరావు**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....గ్రామ పాలన అధికారి , లైసెన్సడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు డిఆర్ఓ భుజంగరావు తెలిపారు. పటిష్ట బందోబస్తు నడుమ పరీక్షకు సంబంధించిన మెటీరియల్ జేఎన్టీయూ హైదరాబాద్ కు తరలించడం జరిగింది. ఆదివారం గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా సెంటర్ ను డి ఆర్ వో భుజంగరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, సర్వే ల్యాండ్ ఏ.డి, సంబంధిత పోలీస్ యంత్రాంగం తో కలిసి డిఆర్ఓ భుజంగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి , లైసెన్సడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 73 మంది అభ్యర్థులకు గాను, 63 మంది హాజరయ్యారని, 10 మంది



గైర్హాజరు అయినట్లు డిఆర్ఓ భుజంగరావు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన పరీక్షకు113 మంది అభ్యర్థులకు గాను 105మంది హాజరయ్యారని,08 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు . లైసెన్సడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించామని అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల మెటీరియల్ను పటిష్ట బందోబస్తు నడుమ హైదరాబాద్ జెఎన్టుకు తరలించడం జరిగిందని ఆయన వివరించారు.

# పూర్తి అనుమతులు లేకుండానే వెంచర్ల నిర్మాణాలు

**- అసైన్మెంట్ భూముల నుండి వెంచర్ లోకి ప్రధాన రోడ్లు**

**- పట్టించుకోని అధికారులు రైతుల ఆవేదన**








కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవునిపల్లి, మన్సాన్పల్లి, మహ్మదాపూర్, గంగారం, మాచేపల్లి, కోనాపూర్ తదితర రెవెన్యూ గ్రామాల్లో గత ఐదు ఆరు సంవత్సరాలుగా అనేక మంది భూ కొనుగోలు చేసి వెంచలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ వీటిలో చాలావరకు అనుమతులు లేకుండానే అక్రమంగా డెవలప్‌మెంట్ చేస్తున్నారు. చట్ట ప్రకారం చేయాల్సింది ఇలా ఉండాలి:ముందుగా అనుమతి దరఖాస్తులేఅవుట్ అభిప్రాయం పొందాలి. 33 1/2 అడుగుల రోడ్లు డ్రైనేజ్, కరెంటు, ప్లాట్ విభజన,యూజర్లకు మౌలిక వసతులు కానీ చాలావరకు వెంచర్లు ఈ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయి. కొందరిదైతే కేవలం భూమిని చదును చేసి, చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి గేట్లు వేసి, రంగుల బ్రోచర్లు ముద్రించి మార్కెటింగ్ చేసి అమ్మకాలు ప్రారంభిస్తున్నారు.

**సర్వే రోడ్లు తగ్గించి విక్రయాలు!**

కొందరి వెంచర్లలో 33.5 అడుగుల రోడ్లు ఉండాల్సిన చోట 30 అడుగుల రోడ్లే ఉన్నాయి. వ్యవసాయ భూములను చుట్టేసి, చుట్టుపక్కల రైతుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారు. రైతులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు చేసినా, ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**పేపర్లలో వార్తలు వచ్చినా తాత్కాలిక హడావిడి మాత్రమే!**

వార్తా కథనాలు రాసిన తర్వాత అధికారులు వెళ్ళి స్వల్పంగా పరిశీలించి, వదిలేస్తున్నారు అనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. 600 ఎకరాల పైగా వెంచర్లు ఏర్పాటు చేసినప్పటికీ ఒక్కదానిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

**"పెద్దవారి అండ ఉంది, మమ్మల్ని ఏం చేయలేరు" అంటున్న డెవలపర్లు!**

వెంచర్ నిర్వాహకులు ప్రభావశాలి రాజకీయనాయకుల అండను చూపిస్తూ ఎవరినీ పట్టించుకోవడం లేదు. పైగా ప్రభుత్వ భూముల మట్టిని అక్రమంగా తీసుకుంటూ డెవలప్మెంట్ చేస్తున్నట్టు సమాచారం.

**కలెక్టర్ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి**

ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి, మండలంలో జరుగుతున్న అనుమతుల్లేని వెంచర్లపై సీరియస్ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములు కాపాడటం, రైతుల హక్కులు రక్షించడం, అధికారుల ప్రాథమిక బాధ్యత అంటున్నారు.

# కొల్చారంలో దొంగల చల్ చల్

కొల్చారం మేజర్ న్యూస్ సూర్య: మెదక్ జిల్లా కొల్చారం మండలం హెడ్ క్వార్టర్ లో దొంగల హల్ చల్ కొల్చారం గ్రామానికి చెందిన పురోహితుడు శ్రీనివాస్ శర్మ వృత్తిరీత్యా టీచర్ హైదరాబాద్ చింతల్ లో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు కొల్చారం మెయిన్ రోడ్డు సమీపంలో ని తన నివాసానికి తాళం వేసి ఉన్నట్టు గమనించిన దొంగలు ఇంట్లోనే సోలార్ వైర్లని కత్తిరించి ఇంట్లోకి వెళ్లి 50 వేల రూపాయలు దొంగలు ఇచ్చినట్లు తెలిపారు పురోహితుడు శ్రీనివాస శర్మ తమ్ముడు కృష్ణ శర్మ శనివారం రాత్రి మెదక్ వెళ్లి రాత్రి తిరిగి రావడంతో కృష్ణశర్మతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు పోలీసులు మాట్లాడి వెళ్లడం జరిగింది కృష్ణ శర్మ ఇంట్లో పడుకొని ఆదివారం ఉదయం కృష్ణ శర్మ ఇంటి వెనకాల ఉన్న శ్రీనివాస్ శర్మ ఇంటిని గమనించడంతో దొంగలు పడ్డట్టు కొల్చారం పోలీస్ స్టేషన్ కు వివరాలు తెలిపారు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ పరిసరాలు పరిశీలించి క్లూ టీం వివరాలు సేకరించారు శ్రీనివాస్ శర్మ కంప్లైంట్ మేరకు మేరకు ఎస్సై గౌస్ దర్యాప్తు చేస్తున్నారు.



# జీ.పీ.ఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం సంగారెడ్డి జిల్లా కేంద్ర లోని ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు.పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు. 77 మంది అభ్యర్థులకు గాను,62 మంది హాజరయ్యారని, 15 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి






మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు160 మంది అభ్యర్థులకు గాను 129 మంది హాజరయ్యారని, 31 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు.లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.దకలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డు అధికారి ఐనేష్ , ఆర్డీవో రవీందర్ రెడ్డి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిడెంట్, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు?

- జిల్లా పంచాయతీ అధికారులకు
- లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముని దేవుని పల్లి. మన్సాన్ పల్లి. మహ్మదాపూర్. గంగారం. కొండాపూర్. గ్రామాల రెవెన్యూ శివారులలో వందల ఎకరాలు వెంచర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. తాత్కాలిక అనుమతులతో పనులు చేస్తున్న పంచాయతీ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన జిల్లా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. మండల పరిధిలోని వెంచర్లకు గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకున్నా చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి అంతర్గత రహదారులు గ్రామ పంచాయతీకి ఇవ్వవలసిన 10 శాతం భూమిని కూడా కొన్ని వెంచర్లు ఇవ్వకుండా ఎదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నాయి. గత కొన్ని రోజులుగా వార్తాపత్రికలలో అక్రమాలపై వార్తలు ప్రచురించిన జిల్లా స్థాయి అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి మండల పరిధిలోని అక్రమ నిర్మాణాలను తనిఖీ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అధ్వానమైన రోడ్లు... ఆగని బురద ప్రాబ్లమ్స్!

## - సంగారెడ్డి ఆదర్శనగర్ కాలనీవాసుల నాట్ల నిరసన

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్న ఆదర్శనగర్ కాలనీలో ప్రజలు దారిలో నడవలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. రోడ్లు లేక, డ్రైనేజీలు దెబ్బతిని, ప్రతిరోజూ మట్టిలో, బురదలో నడవాల్సిన దుస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానికులు నాట్లు వేసి నిరసన తెలిపారు.

**బురద లో రోడ్డుపై నాట్లతో నిరసన**



ఆదివారం ఉదయం కాలనీలోని సుమారు 30 మంది స్థానికులు స్పెక్ట్రా పాఠశాల దగ్గర చేరి, అక్కడి నుండి బురదలో నాట్లు వేస్తూ నడిచారు. ఇది సాధారణ నిరసన కాదు ఇది వారి ఆవేదనకు అద్దంపట్టే చర్య. "ఇది నడిచే రోడా? లేక పొలమా?" అంటూ వాళ్లు ఎదురు ప్రశ్నించారు.

**" గల్లీలో అన్నీ గుంతలే" – స్థానికుల ఆవేదన**

కాలనీ నాయకులు కె. శంకర్, శ్రీకాంత్, రాంచందర్, శ్రీనివాస్, బలరాం, దమ్మా నాయక్ మాట్లాడుతూ... "ప్రధాన రహదారి పక్కనగానే ఉన్నా... మేము జీవించేది మాత్రం నరకంలో! ప్రతి అడుగులో గుంత, ప్రతి కొలతలో బురద. వాహనాలు సరిగ్గా వెళ్లలేవు. పిల్లలెవ్వా పాఠశాలకు చేరాలా?"



ముఖ్యంగా స్పెక్ట్రా స్కూల్ నుండి చౌరస్తాకు వెళ్లే మార్గం పూర్తిగా గుంతల మయం అయిందని, వర్షాలు కురిసినా లేకపోయినా నీరు నిలిచిపోతుందని తెలిపారు.

**అభ్యర్థనలైనా స్పందనలేదంటూ ఆరోపణ**

మార్చి 3న మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినప్పటికీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు.

"పన్నులు చెల్లిస్తున్నాం కానీ వాడుకోదగిన వసతులేం లేవు. అంతేగాక చిన్న చిన్న వర్షాలకే డ్రైనేజీలు ఆగిపోతుంటాయి. రోడ్డంతా నిలువ నీటిలో మునిగిపోతుంది."

**"కలెక్టర్ స్పందించాలి" – ప్రజల డిమాండ్**

కాలనీవాసులు జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ మరియు మున్సిపల్ కమిషనర్ సమర్థవంతంగా స్పందించాలని, కాలనీలో తక్షణమే రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

**నాట్ల నిరసనలో పాల్గొన్న వారు:**

వెంకట్, నరసింగ్, మాణిక్ రెడ్డి, కిషన్, జయశ్రీ, లక్ష్మి, సుశీల్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం మాటున విష వ్యర్థా జలాలు విడుదల

: పి సి బి అధికారులకు సమాచారం అందించిన స్థానికులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్, బొల్లారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున పలు పరిశ్రమలు పెద్ద ఎత్తున రసాయన వ్యర్థ జలాలను ఫ్యాక్టరీ అవుట్లెట్ ల నుంచి బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేశారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వ్యర్థాలతో సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పలు పరిశ్రమలు యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో, ప్రధాన కాలువలలోకి రసాయన వ్యర్థా జలాలను విడుదల చేయడంపై స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమపై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం, బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

# నేడు భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో అన్నదాన కార్యక్రమం

జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు,ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి



సంగారెడ్డి మేజర్ న్యూస్:శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో నేడు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

# పుణ్యక్షేత్రాల అభివృద్ధికి సంకల్పం

- బీరప్ప దేవాలయం నిర్మాణానికి 10 లక్షల రూపాయలు విరాళం - విరాళం అందించిన ఎమ్మెల్యే గూడెం...
- ఘనంగా బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం..

పటాన్ చేరు మేజర్ న్యూస్ : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన, బీరప్ప స్వామి దేవాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన,మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి విరాళంగా 10 లక్షల రూపాయలు ఆయన అందజేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి, సంపూర్ణ సహకారం ఎల్లప్పుడు,అందిస్తూనే ఉంటాము అని ఆయన అన్నారు. సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాల గుళ్ళకు సంపూర్ణ సహకారం అందించాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పొడి గంజాయి , గోవా మద్యం పట్టివేత



మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : గుట్టు చప్పుడు కాకుండా బీదర్ నుంచి పొడి గంజాయి , గోవా నుంచి వివిధ రకాల మద్యం హైదరాబాద్ వైపు సరఫరా చేస్తున్నట్టు నమ్మ దగిన సమాచారంతో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మునిపల్లి కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేసి పట్టుకొని స్వాధీన చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ శాఖ సీఐ వీనారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌ల ఆదేశాల మేరకు ఆదివారం నాడు కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు చేపడుతున్న క్రమంలో ఓ ద్విచక్రవాహనంపై అనుమానం రావడంతో తనిఖీ చేయగా అందులో 1250 గ్రాముల పొడి గంజాయి ఉన్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. హైదరాబాద్ లోని ముసాపేటకు చెందిన పి. శ్రీధర్, ధనంజయ బెహరా అనే ఇద్దరు బీదర్ నుంచి హైదరాబాద్ వైపు పొడి గంజాయిని సరఫరా చేస్తున్నట్లువారు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. పొడి గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న 6.5 లీటర్ల ఎన్‌డీపీఎల్ – గోవా మద్యాన్ని స్వాధీనం చేసుకుని సంగారెడ్డిలోని ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు. ఈ తనిఖీ లో ఎక్సైజ్ ఎస్ ఐ యాదయ్య, కానిస్టేబుల్స్ అలీం, పి. యాదయ్య, మల్కయ్య, అమ్మతుల్ కరీమ్, ప్రహ్లాద్ రెడ్డి, ఉమా తదితరులు ఉన్నారు.

# పేరుకే మున్సిపాలిటీ ... పారిశుద్ధ నిర్వహణపై నిర్లక్ష్యం

## ✦ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



సదాశివపేట మేజర్ న్యూస్: పేరుకే మున్సిపాలిటీ కానీ కనీస పారిశుద్ధ్య నిర్వహణ లేక సదాశివపేట పట్టణం మొత్తం దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్న మున్సిపాలిటీ సిబ్బందికి పట్టడం లేదు పట్టణ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీల్లోని రోడ్లు మరియు బస్టాండ్ పరిసరాలు మొత్తం ఆహార వ్యర్థాలతో నిండిపోయి పందులకు కుక్కలకు ఆవాసంగా మారాయి వర్షాకాలం కావడంతో నీరు నిలిచి పలు కాలనీల్లో దోమలు ప్రబలి విష జ్వరాలు అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు భయపడుతున్నారు, కానీ మున్సిపల్ సిబ్బంది కనీసం పట్టించుకోవట్లేదని ప్రజలు వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి సదాశివపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఆర్య వర్షాల వల్ల ప్రాజెక్టుల వద్దకు ప్రజలు విలువద్దు

హవేలీ ఘనాపూర్ మేజర్ న్యూస్....భారీ వర్షా ల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.ఆదివారం హవేలీగాన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది..రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు





చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు.ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.

# సీఎంఆర్ఎఫ్ కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి


నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం బెల్లపూర్ గ్రామనికి చెందిన నిజముద్దీన్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అలాగే హన్మవ్వ కు కళ్యాణలక్ష్మి చెక్కును ఆదివారం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నాయకులు మాజీ సర్పంచ్ దీంగబెర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధారెడ్డి శ్రీకాంత్ రెడ్డి మల్గొండ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ నిద్రమత్తులో... లారీని బ్రిడ్జ్ ఎక్కించాడు

## తప్పిన ప్రమాదం

## బ్రిడ్జ్ కింది వాహనాల సేఫ్...



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట్, రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ పై ఆదివారం లారీ బీభత్సం సృష్టించింది. పటాన్ చెరువు మీదుగా, మేడ్చల్ వైపు వెళ్తున్న లారీ హఠాత్తుగా కిష్టారెడ్డిపేట్ రింగ్ రోడ్, ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నీ ఢీ కొట్టిన లారీ, ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. నిత్యం సర్వీస్ రోడ్ లో, వాహనాలు ఆ –ఫ్లైఓవర్ క్రింది కేని వందల వాహనాలు వెళుతూ ఉంటాయి, ఫ్లైఓవర్ నుంచి లారీ కిందికి పడినట్టు అయితే ప్రమాదం సంభవించేది, అని స్థానికులు తెలిపారు. డ్రైవర్ నిద్ర మత్తులో ఒక్కసారిగా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైకి లారీని ఎక్కేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలుపుకున్న వాహనదారులు, ఈ ఘటన చూసి వాహనదారులు ఉలిక్కిపడ్డారు.

# గుంతలుపడి బురద మయం

- రోడ్డు గత 15 ఏండ్లుగా అభివృద్ధి కి నోచుకోని రోడ్డు.
- ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి మున్సిపాలిటీలో ని 12 వార్డు ప్రగతి నగర్ ఒడి ఎఫ్ థర్డ్ వెంచర్ నుండి ద్వారక నగర్ వెళ్లే రోడ్డు గుంతలా మాయం అయ్యి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని రాత్రి వేళల్లో వాహన దారులు గుంతల్లో పడి ప్రమాదలకు గురై గాయల పలువుతున్నారని. మా కాలనిలో కట్టిన ఇండ్ల కు భవన నిర్మాణ అనుమతుల కోసం లక్ష ల రూపాయలు ఫీజులు కట్టి ఇండ్లు నిర్మించుకుంటే మా కాలనిలో కనీస రోడ్డువసతి కూడా అభివృద్ధి జరుగలేదని ప్రభుత్వం, జిల్లా ఉన్న త అధికారులు స్పందించి వెంటనే ప్రగతి నగర్ నుండి ద్వారక నగర్ వెళ్లే రోడ్డు ను అభివృద్ధి పర్చాలని.స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులు స్వామి పీర్యా నాయక్ రాజు, తదితరులు కోరారు.

# ఆత్మకూర్ లో కొలువు దీరిన శ్రీ విశ్వ గంగాధర మహాస్వామి

**– నూతన దేవాలయంలో వైభవంగా ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమాలు – పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన చిరంజి శ్రీ లాజ్వంతీ దేవి (శామమ్మ) కీ.శే.చిరంజి సంఘంనాథ్ లు భక్తి భావంతో తాము ఇష్టానుసారం వారు మండల పరిధిలోని తంగేడుపల్లి గ్రామంలోని శ్రీ గురు గంగాధర ఆశ్రమానికి సొంత గ్రామంలో స్థలం కేటాయించారు. ఈ స్థలంలో నూతనంగా నిర్మించిన శ్రీ విశ్వ గంగాధర మహాస్వామి దేవాలయంలో ఆశ్రమం తరపున రెండు రోజులు పాటు ప్రతిష్టాపన కార్యక్రమలు వైభవంగా నిర్వహించారు. శ్రీమద్ కాశీ జ్ఞాన సింహాసనాధీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వాముల వారి దివ్యసాన్నిధ్యమున, షరస్థల బ్రహ్మ శ్రీశ్రీశ్రీ 108 శివయోగి శివాచార్య మహాస్వామి ఆత్మకూర్ శాఖ వారి ఆధ్వర్యంలో, శ్రీశ్రీశ్రీ 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి నేతృత్వమున, శ్రీశ్రీశ్రీ దత్తగిరి అవధూత మహారాజ్ బర్దీపూర్ సమ్ముఖమున స్థానిక గ్రామ ప్రజల సమక్షంతో పాటు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొని ప్రతిష్టాపన మహోత్సవం ప్రత్యేక ఆధ్యాత్మిక ధోరణిలో నిర్వహించారు. ఆదివారం ఆవాహిత మంటపదేవత



ఆరాధన, కలశ గణపతి గౌరీ పూజ, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, శ్రీ విశాలాక్షి సమేత విశ్వనాథ స్వామి, విఘ్నేశ్వరుడు, నంది, శ్రీ గురు గంగాధర మహా స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహత్కార్యంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# మన్ కి బాత్.. జనంతో జమ కలిసిన ప్రసంగం

గుమ్మడిదల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షురాలు గోదారి అంజిరెడ్డి,ఆదేశాల మేరకు గుమ్మడిదల మండల అధ్యక్షులు, కావలి ఐలేష్ ఆధ్వర్యంలో భారత దేశ ప్రధాని మోదీ ప్రత్యక్ష ప్రసారం, టీవీల్లో ప్రసారమైంది. మన్ కి బాత్ 124 వ భాగం ప్రత్యక్ష , ప్రసారాన్ని మండల కేంద్రంలోని నాయకులతో కలిసి, టీవీల ముందు కూర్చుని మోదీ, ప్రత్యక్ష ప్రసంగాన్ని విన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్స్ మెంబర్ సహదేవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అంజిరెడ్డి, యాదగిరి ,భాస్కర్ గౌడ్, ముత్యాల గౌడ్, మురళి చారి, మురళి యాదవ్, గంగ గౌడ్ పాల్గొన్నారు.



# పుల్కల్ చిట్టెం రెడ్డి చెరువుకు మరమ్మత్తులు

## : జిల్లా ఎస్పీకి తాసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు గ్రామ ప్రజలు

పుల్కల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పోచారం, మండలం కేంద్రమైన పుల్కల్ చిట్టెన్ రెడ్డి చెరువు కట్ట కోతకు గురైన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి ప్రమాద స్థాయిలో కోతకు గురి అయిన చిట్టెన్ రెడ్డి చెరువు కట్టను బాగు చేయాలని తెలిపారు స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ అధికారులు విషయం తాసిల్దార్ కు



తెలపడం తో ఆదివారం తహసిల్దార్ కృష్ణ మరియు ఎస్సై విశ్వజేన్ కలిసి కోతకు గురైన కట్టకు మొరం పోపించి బాగు చేయడం జరిగింది, ప్రమాద స్థాయిలో కూతకు గురైన చిట్టం రెడ్డి చెరువు కట్టను బాగు చేయడానికి కారణమైన ఎస్పీకి, బాగు చేపించిన తహసిల్దార్ కృష్ణకు ఎస్ఐ విశ్వజన్ కు గ్రామ రైతులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఆనందం వ్యక్తపరిచారు.



# లక్డరం రహదారి దుస్థితి... ప్రజలకు నరకయాతన..

**– చెదురు మధుర గుంతలే కాదు – లక్డరం మార్గం మొత్తం నరకం – కంకర క్వారీల నుండి నిత్యం వందల వాహనాలు – ఓవర్ లోడ్లతో లారీల బీభత్సం.. రహదారి అధ్వానం – రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు**

పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు మండల పరిధిలోని లక్డరం చౌరస్తా నుండి విలేజ్ కి వెళ్లే మార్గం, ప్రమాదాల,దారిగా మారింది. ఆదివారం గ్రామస్తులంతా కలిసి రహదారిపై రాస్తారోకో చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల, రోడ్డు మార్గం అధ్వానంగా మారింది. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి ఆనుకొని, ఇష్టాను రాజ్యాంగ కంకర క్వారీలు ఏర్పాటు చేసి, రాత్రింబవులు వందల టిప్పర్లతో ,ఓవర్ లోడ్లతో వెళుతూ ఉన్నాయి,
అధికారులు చూసి చూడనట్టు వ్యవరించడం తో,వారి ఇష్టారాజ్యంగా పరిమితికి మించి ట్రిప్పులు కొట్టడంతో రహదారి పరిస్థితి నరకయాతనగా,తయారైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని లక్డరం రహదారికి మోక్షం చేకూర్చేలా ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు గ్రామస్తులు, రాస్తారోకో చేస్తున్న, ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని, గ్రామస్తులకు నచ్చచెప్పి అక్కడి నుండి పంపించారు. మాకు లాండ్ ఆర్డర్ ప్రాబ్లం అవుతుంది, మీరు వాహనాలు ఆపడంతో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతారు, అని, పోలీసులు గ్రామస్తులకు నచ్చ చెప్పడంతో గ్రామస్తులు అక్కడ నుండి వెళ్ళిపోయారు.
తక్షణమే మా సమస్య స్థానిక నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని, గ్రామస్తులంతా ముక్తకంఠంతో తెలిపారు.







# డాక్టర్ నాగ నిర్మల కొత్త జిల్లా వైద్యాధికారిగా బాధ్యతల స్వీకరణ



సంగారెడ్డి, మేజర్ న్యూస్..సంగారెడ్డి జిల్లా కొత్త వైద్యాధికారిగా డాక్టర్ నాగ నిర్మల శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి, కలెక్టర్ ప్రావీణ్యకు పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భారీ వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆమెకు ఆదేశించారు.

# పస్కా పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా

## జరుపుకున్న గ్రామస్తులు



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల కేంద్రంలో క్రైస్తవ భక్తులు, గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పస్కా పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలోని సిలువ వద్దకు వెళ్లి, ఏసుక్రీస్తును స్మరిస్తూ కీర్తనలు పాడుతూ, ప్రార్థనలు చేశారు. రైతులకు మంచి పంటలు పండాలని దేవుని ఆశీర్వాదం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, పాస్టర్, అనేక మంది భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పస్కా పండుగ ఆరాధన కార్యక్రమం గ్రామ ప్రజల మనసులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది.

# ఘనంగా గర్భగుడి చౌకోటు ప్రతిష్టాపన మహోత్సవం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ నల్ల పోచమ్మ ఆలయ గర్భగుడి చౌకోటు ప్రతిష్టాపన కార్యక్రమాలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రోజా బాల్ రెడ్డి దంపతులు దాతలతో, స్థానికుల తో కలిసి చౌకోటు ప్రతిష్ట పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.ఉత్సవం లో పాల్గొన్న దాతలను నాయకులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దాతలు భాస్కర్ రెడ్డి, వి.హనుమంత్ రెడ్డి, వి. మాధవరెడ్డి,బి.జైపాల్ రెడ్డి, పెద్దలు, ఆలయ కమిటీ గోవింద్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన హిందీ ప్రచార సభ ప్రతినిధుల బృందం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఢిల్లీలో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, హెూం మంత్రిత్వ శాఖలోని కేంద్ర అధికార భాష
అధికారులను, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ (న్యూఢిల్లీ) అధికారులను కలిసి వారికి హిందీ ప్రచార సభ కార్యక్రమాలను వివరించారు.హిందీ ప్రచార సభ స్థాపించి 90 సంవత్సరాలు అయిందని, ఇప్పటి వరకు హిందీ ప్రచార. సభ పరీక్షల ద్వారా లక్షల మంది విద్యార్థులు
హిందీ పరీక్షలలో పాల్గొని హిందీ భాషను నేర్చుకున్నారని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో
వేల మంది హిందీ టీచర్ శిక్షణ పొంది ప్రభుత్వ, ప్రవేటు ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా స్థిరపడ్డారని గుర్తు చేశారు . హిందీ ప్రచార సభ హైదరాబాద్ ద్వార వెలువడే వివరణ పత్రికకు ఈ ఆగస్టు నాటికి 50 సంవత్సరాలు
పూర్తి కావస్తోందని తెలిపారు. దీనికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడులు హిందీ
భాషేతర ప్రాంతాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో హిందీ ప్రచార సభ హైదరాబాద్
గత 90 సంవత్సరాలుగా హిందీ భాషకు చేస్తున్న కృషికి అభినందిస్తూ హిందీ ప్రచారసభ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తమ వంతు సహాయ
సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రులు, కేంద్ర అధికార భాష శాఖ అధికారులు, సెంట్రల్ హిందీ డైరక్టరేట్
(ఢిల్లీ) అధికారులు, హిందీ ప్రచార సభ ప్రతినిధుల బృందానికి తెలిపారు. ఈ సందర్భంగా హిందీ సేవా సదన్ మహా విద్యాలయం ద్వారా సి.బి.ఎస్.ఇ. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించబడే పాఠశాలలో 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు హిందీలో పోటీ పరీక్షలకు సంబంధించిన బ్రోచర్ ను కేంద్ర విమానయాన మంత్రి
రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి, న్యాయ సలహాదారులు జె. వెంకట రామనరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు సి.ఎల్. నాయుడు, సభ్యులు రమాదేవి, రవిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీర వందనం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉమర్ అలీషా రూరల్ డేవలప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవనది ఫౌండేషన్, వారధి ఫౌండేషన్,మహిళాశక్తి షోషల్ ఆర్గనైజషన్ సంయుక్తగా భారతదేశ సైన్యంలో యుద్ధంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన వీర జవాన్లను వీర జవాన్ల కుటుంబాలను వీరవందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . జీవన దీ ఫౌండేషన్ నుంచి పవిత్ర పుష్కర నదుల పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది 20 మంది వీర జవాన్లను సన్మానించిన సద్గురు శ్రీ డాక్టర్ ఉమరాలిశా స్వామి ఈ కార్యక్రమం శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో జరిగింది ఈ కార్యక్రమానికి 200కు పైగా వీర జవాన్ల కుటుంబ సభ్యులు ఇచ్చేశారు వారికి ధన్యవాదాలు తెలియ జేస్తున్న జీవనది ఫౌండేషన్ వారధి ఫౌండేషన్ మహిళా శక్తి షోషల్ ఆర్గనైజేషన్

## అమ్మవారికి బోనాలు..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మన్విత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న ఫౌండేషన్ అధినేత్రి నాగేంద్ర కృష్ణకుమారి , మన్విత్.



# ఆనందకరమైన ఆరోగ్యమే మహాభాగ్యం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రకృతి వైద్యంతో పలు రకాల ఉపయోగాలు. ... ఘనంగా ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు మనిషి ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఆరోగ్యం గా ఉండటమే మహాభాగ్యం అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం.. గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు శనివారం ఘనంగా జరిగింది. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రముఖ మోటివేటర్ మంద దామోదర్ మాట్లాడుతూ మనిషి సక్సెస్ కు అంతం లేదని, హ్యాపీనెస్ తో కూడిన సక్సెస్ సాధించేవరకు కృషి చేస్తూనే ఉండాలని అన్నారు. ధ్యానం, మెడిటేషన్ ,యోగ లను నిత్య జీవితంలో అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. మనిషి తుది శ్వాస విడిచే వరకు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రకృతి నియమాలను పాటించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త బొజ్జా బిక్షమయ్య సూచించారు. ప్రముఖ ప్రకృతి వైద్యులు టి వెంకన్న, పిసి వి స్వామి, ఎల్ వెంకన్నలు మాట్లాడుతూ ప్రకృతి వైద్యంతో పలు రకాల రుగ్మతలను రూపుమాపడమే కాకుండా దీర్ఘకాల వ్యాధులకు చికిత్సలను అందించవచ్చు అని అన్నారు. ప్రముఖ ఆక్యుపెం చర్ డాక్టర్ సుభాష్ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన వైద్య చరిత్రలో ఆక్యుపంచరకు ఒక ప్రముఖ స్థానం ఉందని, దాని ద్వారా పలు రకాల వ్యాధులకు చికిత్సలు



అందించవచ్చని అన్నారు. గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సీఎం డి సయ్యద్ ఇమామ్, డైరెక్టర్లు నరసయ్య, వీరారెడ్డి లు మాట్లాడుతూ ప్రకృతి ఆరోగ్య నియమాల ద్వారా ఓవర్ వెయిట్ ను తగ్గించుకున్నామని తెలిపారు. 40 రోజులపాటు ఫిట్ ఇన్ 40 కార్యక్రమాన్ని నిర్వహించి కఠోర దీక్షతో ప్రకృతి సహజ సిద్ధంగా వైద్య విధానాలను అవలంబిస్తూ ఆరోగ్య సమస్యలను పరిష్కరించామని వారు తెలిపారు. ఫిట్ ఇన్ 40 కార్యక్రమంలో పాల్గొన్న కె వెంకటేశ్వర్లు కాకునూరు సుధాకర్ జైపాల్ రెడ్డి సలీం సరిత కోటేశ్వరరావు తదితరులను ఈ సందర్భంగా సత్కరించి సన్మానించారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధి లోని హిల్ టాప్ కాలనీలో నిర్వహిం చిన మహంకాళి బోనాల వేడుకకు ఆమె హజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ దంపతులు అమ్మవార్ల ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక పూజకు హజరైన కార్పొరేటర్ దంపతులను ఉత్సవ కమిటీ నిర్వాహకులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మ వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బైరు అనిల్, సిద్ధి రాములు, నర్సింగ్, మర్రి శీను, ప్రేమ్ కుమార్, అశోక్ యాదవ్,సతీష్,శంకర్, మల్లేష్, సిద్ధులు, సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# పదవతరగతి ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లోని ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి పదవతరగతి పరీక్షలో 589 మార్కులు సాధించిన విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐ ఓ జీ టీ
చారిటబుల్ ట్రస్ట్ వారి రూ.25,000/- వేల రూపాయలు చెక్కును కార్పొరేటర్ లిరజితా పరమేశ్వర్ రెడ్డి చేతుల ద్వారా విద్యార్థికి బహుకరించారు.
ఈ సందర్బంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ - ఉప్పల్ ప్రజ్ఞాన్ విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి తమ పాఠశాలతో పాటు ఉప్పల్ కి మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. విద్యార్థులు చేతన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజ్ఞాన్ యాజమాన్యం నాణ్యమైన విద్యనందిస్తూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థి తల్లిదండ్రులైన శ్రీమతి వలిపే సత్యనీలిమ, శ్రీ వలిపే లక్ష్మీ నరసింహ రావు గార్లను అభినందించారు.విద్యార్థి అభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో
ఐ ఓ జీ టీ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శ్రీ దుబ్బ లక్ష్మారెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఈవిధంగా ప్రతిభ కనబరిచిన వారిని మా ట్రస్ట్ ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని వారి యొక్క పైచదువులకు సహాయ సహకారాన్ని అందిస్తుందని విద్యార్థులు పట్టుదలతో చదువుకుని మంచిపేరు తెచ్చుకోవాలని ప్రసంగించారు.మరియు పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా కృషితో అనుకున్నది సాధించాలని పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ ఏదైనా చేయగలరని అనుకున్న గమ్యాన్ని చేరవచ్చునని విద్యార్థులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు.కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి జెట్ట సుధాకర్ గారు, జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి గారు, సంస్థ సభ్యులు మేకల రాంచందర్ రెడ్డి, మేకల రంగారెడ్డి గార్లు మరియు ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ అశ్రునివాళి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : కార్గిల్ విజయ్ దివస్, జూలై 26 ను పురస్కరించుకొని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ యాజమాన్యం ఘనంగా అమర జవాన్లకు అశ్రు తర్పణ నివాళులు అర్పించారు. ఈ మేరకు 533 మంది కార్గిల్ అమర జవాన్ల పేర్లతో 8.5 అడుగుల స్మారక చిహ్నాన్ని పాఠశాలలో ఏర్పాటుచేసి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండ స్మారక చిహ్నానికి పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవాన్ల పట్ల తన ప్రగాఢ గౌరవాన్ని తెలుపుతూ బాగోద్వేగాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, సిబ్బంది సైతం అమరులకు పుష్పాలతో నివాళులు అర్పించారు. కరస్పాండెంట్ కట్ట ప్రభాకర్ రావు, డీన్ రామానుజుల, ప్రిన్సిపల్ రేఖా రావు, ఫాతిమా ఖాజీంలు పాల్గొని విద్యార్థులకు దేశభక్తిపై దిశా నిర్దేశం చేశారు. అమరుల స్మారక చిహ్నాన్ని రూపొందించడంలో శ్రద్ధ చూపిన బండారు యోగిత, కళా విభాగానికి చెందిన సభేర ఫాతిమా, కళ్యాణ్ లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


# అందోల్ అభివృద్ధి పై మంత్రి దామోదర ప్రత్యేక దృష్టి

◆ చురుకుగా అందోలు ఫోర్‌లైన్ రోడ్డు పనులు ◆ రోడ్డు నిర్మాణం పనులకు రూ.20

◆ కోట్లు మంజూరు కాంట్రాక్టు రద్దుచేసి మరొకరి పనుల అప్పగింత



అందోల్ మేజర్ న్యూస్: అందోలు శివారులో నుంచి అన్నాసాగర్ వరకు చేపడుతున్న ఫోర్‌లైన్ రోడ్డు పనులు చురుకుగా సాగుతున్నాయి. మున్సిపాలిటీరిధిలోకిచ్చే డబుల్‌రోడ్డును ఫోర్‌లైన్‌గా మార్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. మొదట్లో ఈ కాంట్రాక్టు పనులు దక్కించుకున్న కన్‌స్ట్రక్షన్స్ వారు పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నత్తనడకన చేపడుతుండడంతో మంత్రి ఆ కాంట్రాక్టును రద్దు చేయించి వేరొక కాంట్రాక్టుకు అప్పగించారు. అప్పటి నుంచి పనుల్లో వేగం పుంజుకుందనే చెప్పవచ్చు. రోడ్డును ఇరువైపులా వెడల్పు చేసి సిమెంట్ కంకరను వేసి రోడ్డు రోలర్‌తో చదును చేసిన తర్వాత బీటీ పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం బీటీ పనులు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వరకు పూర్తికాగా, అందోలు సొసైటీ భవనం వరకు రోడ్డును వెడల్పు చేసి కంకర పనులు చేపడుతున్నారు. గతంలో వేసిన బీటీ రోడ్డును జేసీబీ సహాయంతో తొలగించి దానిపై అదనంగా ఒక లేయర్ బీటీని వేస్తున్నారు. పనులపై మంత్రి సంతృప్తి అందోలు ఫోర్‌లైన్‌రోడ్డు పనులపై మంత్రి దామోదర రాజనర్సింహ సంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. సకాంలో రోడ్డును విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో కూడా ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని కూడా సూచించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ రోడ్డుపై రవాణా రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అన్నాసాగర్ రోడ్డులో చెట్లు తొలగింపు సంగుపేట బ్రిడ్జి వద్ద నుంచి అందోలు అంబేద్కర్ విగ్రహం వరకు, జోగిపేటలోని భారత్‌పెట్రోల్ పంపు నుంచి అన్నాసాగర్ గ్రామం వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైన విషయం తెలిసిందే. అయితే అన్నాసాగర్ రోడ్డులో ఉన్న ఏళ్లనాటి పెద్ద పెద్ద వృక్షాలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తొలగించారు. రోడ్డు విస్తరణకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు చెట్ల తొలగించారు. దీంతో ఇరువైపులా రోడ్డు పెద్దగా అయ్యే అవకాశం ఉంది. ఈ రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు బాగా జరిగేవి. ఫోర్‌లైన్‌రోడ్డు ఏర్పాటుతో ప్రమాదాలు నివారించవచ్చునని అధికారులు భావిస్తున్నారు. రోడ్డు డివైడర్, హైమాస్ లైట్లు ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వరకు, అటువైపు అన్నాసాగర్ వరకు రోడ్డు డివైడర్‌ను నిర్మించి, హైమాస్ లైట్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో సంగుపేట వద్ద నుంచి బైపాస్ రోడ్డు మాసానిపల్లి, డాకూరు, ఎర్రారం, నేరడిగుంట గ్రామాల మీదుగా ఏర్పాటు కావడంతో జోగిపేట మున్సిపాలిటీకి చాలా వరకు నష్టం జరిగిందనే చెప్పవచ్చు. ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణంతో కొంత మేరకు నష్టాన్ని పూరించవచ్చునని అధికారులు అంటున్నారు. ఏది ఏమైనా హైవే బైపాస్‌రోడ్డుతో జోగిపేటకు చాలా నష్టం జరిగిందనే చెప్పవచ్చు.

# రోడ్డుకు అడ్డుగా గోడలు... అధికారుల నిర్లక్ష్యం వెల్లడి







సంగారెడ్డి/ రామచంద్రపురం మేజర్ న్యూస్...తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు గ్రామ-స్తులకి జీవనోపాధిని అడ్డు కడుతున్నాయి. రేడు వైపులా నిర్మించిన గోడలు ు ఓ వైపు అధికారుల మౌనం, మరోవైపు నిర్మాణ సంస్థ దూకుడుతో ు సదరు ప్రాంతం ఇప్పుడు జనాలకు అందుబాటులో లేకుండా మారింది.రోడ్డును కబళించిన నిర్మాణ సంస్థ ఇది మామూలు వీధి కాదు ు ఇది ప్రభుత్వ ఆధీనంలోని 100 ఫీట్ల రహదారి. గ్రామ ప్రజల రాకపోకలకే కాదు, అనేక వ్యవసాయ కార్మికులు, వాహనదారులు ఈ మార్గాన్ని నిత్యం వినియోగిస్తున్నారు. అయితే తాజాగా జరిగిన గోడ నిర్మాణంతో ఈ రహదారి అడ్డంగా మూసుకుపోయింది.రోడ్డుకు అడ్డుగా గోడ ఎలా వేస్తారు? ఇది స్పష్టమైన చట్ట ఉల్లంఘన" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు దీనిపై స్పందించకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు.

**అదే ప్రశ్న –ఎవరు ఇచ్చారు అనుమతి?**

ఒక నిర్మాణ సంస్థ, ఏ అధికారి అనుమతి లేకుండా ప్రభుత్వ రహదారిని అడ్డగించి నిర్మాణం చేపడతే, ఆ సంస్థ వెనుక బలమైన చేయూత ఉందని అర్థమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ గోడలు కూల్చివేయకపోతే రేపటి రోజు ఇదే నిదర్శనంగా మరెక్కడైనా ఇలాగే జరుగుతుంది అనే భయాలు వ్యక్తమవుతున్నాయి.

**కోర్టు మెట్ల ఎక్కిన గ్రామస్థులు – న్యాయపోరాటం ప్రారంభం**

తమ ఫిర్యాదులకు స్పందన లేకపోవడంతో, గ్రామస్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం దీనిపై కేసు దాఖలయినట్లు సమాచారం. న్యాయస్థానం ద్వారా త్వరలోనే సంబంధిత శాఖలకు నోటీసులు జారీ కానున్నాయని గ్రామస్తుల తరఫు న్యాయవాది వెల్లడించారు.ప్రభుత్వం **స్పందించాలన్న ప్రజల డిమాండ్ :** అడ్డుగా వేసిన గోడను తక్షణమే కూల్చాలి.ప్రభుత్వ భూముల ఆక్రమణపై విచారణ చేపట్టాలి.సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.ప్రజల రాకపోకలకు ఎటువంటి అడ్డంకులు కలగకుండా చర్యలు చేపట్టాలి.ప్రజల జీవనోపాధికి అడ్డు కడుతూ, అధికారుల మౌనానికి అండగా నిర్మాణాలు కొనసాగితే... ప్రజాస్వామ్యానికి అర్థమే లేదు" అని గ్రామస్తులు బహిరంగంగా చెబుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

### : రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండలం తడ్కాల్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శిభిరంలో పాల్గొనీ ప్రారంభించినా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ భాద్యులకు అభినంధించి వారు ప్రజలకు సేవలు అందించడం లో లయన్స్ క్లబ్ ముందు ఉంటుంది అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ శేఖర్ ఆచార్య వెంకట్ రావ్ యూసఫ్ డా హమీద్ మల్లారెడ్డి మనోహర్ కృష్ణ రెడ్డి వీరేశం బాబు సాబ్ ఖాదర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లవాగు ప్రాజెక్టు పరిశీలించి నల్లవాగు లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్

### ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ను సందర్శించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గ్రామంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ను ఆదివారం సందర్శించిన నారాయ-ణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి, వారికి అందుతున్న ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అవసరమైన మెరుగుదలలపై అధికారులకు మరియు ప్రధానోపాధ్యాయునికి సూచనలు ఇచ్చారు. అలాగే వర్ష కాలం కనుక పరిశుభ్రతను పాటించాలి త్రాగే నీరు మరియు ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం ఎమ్మెల్యే గారు డైనింగ్ హాల్ లోకి వెల్లి విద్యార్థుల కొరకు వండిన వంటల నాణ్యతను పరిశీలించారు అలాగే సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నల్లవాగు ప్రాజెక్ట్ లో నీటి మట్టన్నీ ఆదివారం పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ నాయకులు రమేష్ చౌహాన్, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి జిత్తు రెడ్డి, మల్దొడ్డి తుకారాం, విఠల్ రవి పాటిల్ జైరాజ్, శ్యామ్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు, వీరచారి, సంగ్రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.